విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 126 | శనివారం 05. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## ‘ఇస్రో’ విజయం.. దేశానికి గర్వకారణం



- ఇస్రో సాధించిన చరిత్రాత్మక విజయాన్ని ప్రధాని మోదీ అభినందనలు
- “ఇస్రో సాధించిన మరొక అద్భుతమైన విజయం ఇది.
- మన దేశానికి ఇది ఎంతో గర్వకారణమైన క్షణం.
- జియోసింక్రోనస్ కక్ష్య నుంచి భారత్ ప్రయోగించిన మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్ ఈవోఎస్-05.
- జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 ద్వారా జరిగిన ఈ విజయవంతమైన ప్రయోగం..
- భారత అంతరిక్ష రంగం సాధిస్తోన్న అత్యుత్తమ ప్రగతికి, ఆవిష్కరణలకు, విస్తృత సామర్థ్యాలకు ప్రతీకగా నిలిచింది.
- శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్‌వీ-ఎఫ్17



# పనులు త్వరగా పూర్తి చేయాలి

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో సీఎం పర్యటన
- మద్దూరులో నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పరిశీలన
- పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు
- ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు
- హకీంపేటలో విద్యా హబ్ నిర్మాణ పనులు పరిశీలన



నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మద్దూరుకు చేరుకున్న సీఎం ముందుగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో 13,670 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో మూడు అంతస్తులుగా కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఏఈ డబ్ల్యూఐడీసీ ఎండీ గణపతి రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయాలని సీఎం సూచించారు. అది పట్టా భూమి అయితే హక్కుదారుల నుంచి కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణంతో పాటు ప్రహరీ గోడ నిర్మించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను మార్చి నెలలోపు పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అనంతరం గురుకుల పాఠశాల, కళాశాల భవన నిర్మాణ పనులను కూడా ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## కొండా సురేఖ తీరు ఆక్షేపణీయం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- కాంగ్రెస్‌లో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉంటుంది
- క్రమశిక్షణ విషయంలోనూ పార్టీ అంతే కఠినంగా ఉంటుంది
- “కొండా సురేఖ కాంగ్రెస్‌లో కొనసాగుతానని చెప్పారు.
- పార్టీలో ఉంటే తప్పకుండా అవకాశం ఇస్తాం.
- గురువారం కొండా సురేఖ ఆవేశం, ఆవేదనతో మాట్లాడారు.
- ఇకపై అలా మాట్లాడకూడదని సూచిస్తున్నా.
- పార్టీలో ఎవరికైనా ఇబ్బందులుంటే నేరుగా పీసీసీ అధ్యక్షుడి వద్దకు వచ్చి చెప్పుకోవచ్చు.
- ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్, పార్టీ ప్రధాన కార్యదర్శి, అధిష్ఠానాన్ని కలవచ్చు.
- తమ ఆవేదన వ్యక్తం చేయొచ్చు.
- అంతేకానీ ఇష్టారాజ్యంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ సహించదు.



## ఆ ప్రచారం నమ్మొద్దు..



- త్వరలో బిగ్ అప్‌డేట్ ఉంటుందని తాను ప్రకటించినట్టు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించిన మాజీ మంత్రి కొండా సురేఖ
- కొండా సురేఖ పేరుతో ఉన్న ఫేస్‌బుక్ ఖాతాలో “త్వరలో బిగ్ అప్‌డేట్ ఉంటుంది. ‘వెయిట్ ఈజ్ ఆల్‌మోస్ట్ ఓవర్’..” అంటూ ఆసక్తికర పోస్టు సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు.
- “వివిధ సోషల్ మీడియా వేదికల్లో నా పేరుతో ప్రసారమవుతున్న పోస్టులతో మాకు ఎలాంటి సంబంధం లేదు.
- మీడియా ప్రతినిధులు, ప్రజలు కేవలం అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కోరుతున్నాం”

## సెప్టెంబర్ 6న బీఆర్ఎస్ ఎల్పీ భేటీ

తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతిపక్షతన వ్యూహాలకు పదును పెడుతోంది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు సెప్టెంబర్ 6వ తేదీన ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. ఈ సమావేశానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు.రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈసారి అసెంబ్లీ సమావేశాలు మరింత వాడీవేడీగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార పక్షాన్ని ఇరుకున పట్టేలా పార్టీ సభ్యులకు ఈ సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావం, సాగునీటి ప్రాజెక్టులు,కాళేశ్వరం బ్యారేజీలు, పాలిటెక్నిక్ విద్యా, వ్యవసాయం, రైతు సంక్షేమం, పథకాల అమలు, లా అండ్ ఆర్డర్ వంటి అంశాల్లో ప్రభుత్వాన్ని కార్నర్ చేసే విషయంలో గులాబీ బాస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో హామీల అమలుపై నిలదీసే చాన్స్ ఉంది.

## పౌరసత్వ కొత్త రూల్స్‌కు కోర్టు బ్రేకులు

### జన్మతః పౌరసత్వ ఆంక్షల ఆదేశాలు నిలిపివేత

### సుప్రీంకోర్టులోనూ ట్రంప్‌నకు చుక్కెదురు



ఢిల్లీ (తెలంగాణ వాణి) జన్మతః పౌరసత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరోసారి న్యాయస్థానంలో చుక్కెదురైంది. అమెరికాలో జన్మించే విదేశీ వలసదారుల పిల్లలకు సహజంగా లభించే పౌరసత్వంపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల అమలును యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు నిలిపివేసింది. ‘బర్త్ టూరిజం’ను అడ్డుకోవడంతో పాటు, అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలపై ఉన్నవారి పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించకుండా పరిమితులు తీసుకురావాలని ట్రంప్ ఇటీవల కొత్త ఉత్తర్వులపై సంతకం చేసిన మిగతా 2లో..

## కుట్టు మిషన్ల పథకం వేగవంతం కావాలి

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష

### దోభీ ఘాట్‌ల ఏర్పాటుకు అధికారులకు ఆదేశం



హైదరాబాద్ తెలంగాణ వాణి) తెలంగాణా రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యాలని తెలంగాణా సర్కార్ సంకల్పించింది. ఈ క్రమంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటుంది. ఈ క్రమంలోనే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం వేగవంతం కావాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం మిగతా 2లో..



## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం

హైదరాబాద్ తెలంగాణ వాణి)
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని.. వారిలో ఒకరిద్దరు మినహా ఎవరినీ తీసుకోబోమని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. మాజీ మంత్రి కొండా సురేఖ అంశంపైనా జగదీశ్‌రెడ్డి స్పందించారు. “పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకునేది లేదని చాలా మంది నేతలకు ఇప్పటికే చెప్పాం. కొండా సురేఖను కూడా పార్టీలోకి తీసుకోం. బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసినా ఆయన్ను తీసుకునేది లేదు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి వస్తామంటే పార్టీ తిరస్కరించింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్టే. ఆరోపణలు చేసింది కొండా సురేఖ కాదు.. ఆమె కుమార్తె. గతంలో రాజగోపాల్‌రెడ్డితో పాటు చాలా మంది నేతలు నేరుగా పార్టీపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను తప్పుబట్టారు”

## బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలన్నీ అభివృద్ధి చేస్తాం

భద్రాచలం: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని స్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. భద్రాద్రి ఆలయాన్ని భక్తులు మెచ్చేలా విశాలంగా, అత్యంత సుందరంగా పునర్నిర్మిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. అందులోభాగంగానే రాములోరి ఆలయాన్ని, భద్రాచలం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.





## ఆకాశ్ ఆనంద్ ఇంకా పరిణతి చెందలే

### బీఎస్పీ పార్టీ అధినేత్రి మాయావతి

ఢిల్లీ (తెలంగాణ వాణి) బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధినేత్రి మాయావతి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద బాధ్యతలు చేపట్టే స్థాయిలో ఆయన ఇంకా పరిణతి సాధించలేదని స్పష్టం చేశారు. దీంతో వచ్చే ఏడాది జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఆకాశ్ ఆనంద్ పార్టీని నడిపించే అవకాశం లేదనే సంకేతాలు వెలువడ్డాయి. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో మాయావతి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆకాశ్ ఆనంద్ పార్టీలో కొనసాగుతారని, అయితే ప్రస్తుతం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం సరికాదని చెప్పారు. పరిస్థితులను ఆయన పరిణతితో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. “ఆకాశ్ ఆనంద్ పార్టీలో మిగతా 2లో..

## కొండా సురేఖ సరే మరి పొంగులేటి సంగతేంటి?

### మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్ తెలంగాణ వాణి)
22-A భూముల విషయంలో బొంకుతున్నారని మం త్రి పొంగులేటి మంత్రి పొంగులేటి కాదని ఆయన బొంకులేటి అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలపై ఇవాళ సిర్పూర్ బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో మాట్లాడిన హరీశ్ రావు.. తనను తిట్టారని కొండా సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్ రెడ్డి.. మరి నిషేధిత భూముల పేరిట ప్రజలను పట్టి పీడిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డితో పొంగులేటికి ఏం పొత్తుందో చెప్పాలన్నారు. పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా రేవంత్ రెడ్డి నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే.. కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూ రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని, రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ లోనే ఉందని రేవంత్ ఇల్లు నిషేధిత జాబితాలో పడితే రాత్రికి రాత్రే తీసేసుకున్నాడు.. మరి పేదలకు ఒక న్యాయం, ముఖ్యమంత్రికి ఇంకో న్యాయమా? అని ప్రశ్నించారు. 22-A ఒక్క చోట జరిగిన తప్పు కాదని కాగజ్‌నగర్ నియోజకవర్గంలో ఏకంగా 42,867 ఎకరాల రైతుల భూములు 22ఏ జాబితాలో బందీ అయిందన్నారు. నిషేధిత జాబితాలో పెట్టారని నిషేధంలో పెట్టిన పేదల భూములను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఆరు గ్యారంటీలు గాలికి.. 420 హామీలు బోగస్: బొల్లం




**బేతవోలు, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చిలుకూరు మండలం బేతవోలులో నిర్వహించిన సదస్సు, వంటా–వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్, మహిళలకు రూ.2,500 సాయం, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కొనసాగించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జానకిరామాచారి, మాజీ సర్పంచ్ తాలూరి శ్రీనివాస్, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్, మాజీ జెడ్పీటీసీ శివాజీ నాయక్, గిద్దె రాజేష్, శ్రీనివాస్, వాసు, శ్రీనివాస్, వీరయ్య నిగిడాల పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్‌లో ఎస్‌జీఎఫ్ఐ మండల, జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
పాఠశాల విద్యాశాఖ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లాలో సెప్టెంబర్‌లో మండల, జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో డి.వాసంతి, జిల్లా ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి బి.భావ్‌సింగ్ తెలిపారు. మండల స్థాయి పోటీలు సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు, జోనల్ స్థాయి పోటీలు సెప్టెంబర్ 16 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఎంఈవోలు, పీడీలు, పీఈటీలు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించి, పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## సమ్మె హెచ్చరికతో సింగరేణి మెట్టు దిగింది



**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
ఏఐటీయూసీ సమ్మె నోటీసు, ఆర్ఎల్‌సీ సమక్షంలో చర్చలు, నిరంతర పోరాటం ఫలించాయని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. కార్మికుల పలు కీలక డిమాండ్లపై సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని చెప్పారు. శుక్రవారం పీవీకే–5 గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించడం, సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం, ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహణ, ఓవర్‌మెన్ ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్ నిబంధనల్లో మార్పులు, ఖాళీల భర్తీ వంటి అంశాలపై అంగీకారం కుదిరిందన్నారు. హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సింగరేణి విద్యాసంస్థల్లో సీబీఎస్ఈ సిలబస్, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్ కేసుల పరిష్కారానికి కూడా యాజమాన్యం అంగీకరించిందన్నారు. మెడికల్ ఫిట్ అయిన 149 మంది డిపెండెంట్లకు నెలలోపు ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకంపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. సాధించిన అగ్రిమెంట్ల అమలును పర్యవేక్షిస్తూ, మిగిలిన సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, పిట్ కార్యదర్శులు భుక్య రమేష్, మధుకృష్ణ, కమల్, సహాయ ఫిట్ కార్యదర్శి సందీప్,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సాయి పవన్, సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్, సుమన్, ఎస్.రమేష్, నరేందర్, సురేందర్ రెడ్డి, సంజీవ్, ప్రశాంత్, హరికృష్ణ,ఈర్ప కృష్ణ, సురేష్, రవీందర్ రాజేష్ కోటేశ్వరరావు,నరేష్, వెంటేశ్వర్లు,పంప్ ఆపరేటర్ మహేష్,రావుహరికృష్ణ, కారమోహన్,మదనయ్య, ముబారక్,మేకల శీను,మహేష్ సంతానం,బాబురావు,శశివర్ధనరెడ్డి,కరీమ్ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ ఘటన దుర్మార్గం

**ఊకె శిరీష కుటుంబాన్ని పరామర్శించిన కల్పనా చౌదరి**




**పాల్వంచ, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**



తుక్కుగూడలో జరిగిన ఘటన అత్యంత దుర్మార్గమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొల్లి ఫౌండేషన్ ప్రతినిధి కల్పనా చౌదరి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన ఊకె శిరీష కుటుంబాన్ని ఆమె పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కొల్లి ఫౌండేషన్ తరపున శిరీష కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. న్యాయం జరిగే వరకు ఫౌండేషన్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలవాలని కల్పనా చౌదరి పిలుపునిచ్చారు. శిరీష ఘటనలో నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రి సేవలు అభినందనీయం

- **జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లగుప్ప ఘటనపై ప్రత్యేక శ్రద్ధ**
- **విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తున్న వైద్య బృందం, సిబ్బంది**

**భద్రాచలం సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భద్రాద్రి జిల్లా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గొల్లగొప్ప గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మలేరియా నివారణ చర్యల్లో భాగంగా ఏపీ వైద్య సిబ్బంది క్లోరోక్విన్ మాత్రలు గ్రామంలో, అంగన్వాడి కేంద్రంలో 0–5 సంవత్సరాలలో పిల్లలు 17 మందికి, అదేవిధంగా జిపిఎస్ పాఠశాల నందు 6–12 సంవత్సరాలలోపు 30 మంది విద్యార్థులకు, గ్రామంలో పెద్దలకు 5 గురికి మొత్తం కలిపి 52 మందికి అందించడం జరిగింది, దానిలో 9 మందికి విద్యార్థులకు మాత్రలు వికటించి దుష్ప్రభావాలు కనిపించగా, మాత్రలు అందించిన 52 మందిని హుటాహుటిన భద్రాచల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది, ఈ ఘటనలో జమీల అనే విద్యార్థి హాస్పటల్ కు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, ఉన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు ఆసుపత్రి వైద్య



బృందం మెరుగైన చికిత్సను అందిస్తూ మరుసటి అనగా 02.09.202 రోజున పూర్తి ఆరోగ్యంతో 24 మందిని, 03.09.2026 న 14 మందిని అదేవిధంగా 04.09.2026 ఉన్న మరో 8 మందిని పూర్తి ఆరోగ్యంతో వారిని వారి స్వగృహాలకు పంపించడం జరిగిందని, మరల మలేరియా లక్షణాలు కలిగి ఉన్న మరో నలుగురిని గురువారం నాడు అడ్మిట్ చేసుకున్నామని వారితో కలిపి మొత్తంగా ఉన్న పదిమందిని మలేరియా డోసులు పూర్తి అయిన వెంటనే వారికి మరల వైద్య పరీక్షలు నిర్వహించి పూర్తి ఆరోగ్యంతో ఇంటికి పంపిస్తామని, డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ తెలియజేశారు, ఎప్పటికప్పుడు పిల్లల ఆరోగ్యం పై హాస్పిటల్ సూపర్డెంట్ మరియు వైద్య బృందం ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అందించాల్సిన వైద్య సదుపాయాలు, ఇతర వైద్య పరీక్షలు తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అందిస్తూ పర్యవేక్షిస్తున్నామని తెలియజేశారు, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి, నిత్యం అందుబాటులో ఉంటూ పిల్లలకు వైద్యం అందిస్తున్న వైద్య బృందానికి హాస్పటల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను తమ ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
ఒంద్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను తమ ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర కేబినెట్ నిన్న పాండురంగాపురం నుంచి మల్కన్‌గిరి వరకు రైల్వే లైన్‌కు ఆమోదం తెలపడం భద్రాద్రి ప్రాంత అభివృద్ధికి కీలక నిర్ణయమని అన్నారు. అయితే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తానే కేంద్రంతో మాట్లాడి తీసుకొచ్చినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రం నిర్ణయాలను వ్యక్తిగత ఘనతగా చెప్పుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్ర బృందం సర్వేకు రావడం శుభపరిణామమని, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సరైన స్థలాన్ని గుర్తించి సహకరిస్తే



విమానాశ్రయ మంజూరుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.గత రెండు నెలల్లో సింగరేణి విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుందని, తాటిచెర్ల బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిందని తెలిపారు. మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి ఇబ్బందులు కలిగించిందని, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో పీకే ఓసీ –2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కిందని అన్నారు. భవిష్యత్తులో కొయ్యగూడెం ఓసీ–3 బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.భద్రాచలంలో రెండో వంతెనతో పాటు అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని, ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రజలకు ఉపయోగపడే పనితీరు కనిపించడం లేదని విమర్శించారు. కేంద్రం అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ఓటు ద్వారా సమాధానం చెబుతారని, తెలంగాణలో బీజేపీకి మరింత బలమైన మద్దతు లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్ సెక్రటరీ దురిశెట్టి కుమార్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు నవీన్, బూర్గంపాడు మండల అధ్యక్షుడు బీరక సాయి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు జుజ్జూరు మోహనకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోల హరీష్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మహంకాళి శంకర్, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బుర్ర సతీష్, కార్మిక సెల్ కన్వీనర్ గుమలాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శిరీష కుటుంబానికి అండగా ఉంటాం

- **బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి**
- **రూ.5 లక్షల ఆర్థిక సాయం..**
- **ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాల అందజేత**

**పాల్వంచ, సెప్టెంబరు 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హైదరాబాద్‌లో జరిగిన అమానవీయ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని ఊకే శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు.శుక్రవారం చౌటిగూడెంలోని శిరీష నివాసానికి వెళ్లిన మంత్రి పొంగులేటి.. ఆమె తల్లి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక సాయం, వ్యక్తిగతంగా మంత్రి పొంగులేటి అందించిన ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శిరీషపై జరిగిన అమానవీయ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడి, కేసు దర్యాప్తును




వేగవంతం చేసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.అలాగే శిరీష హత్యకు సంబంధించిన వసతి గృహాన్ని తక్షణమే తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసు పత్రికి అనుసంధానంగా ఉన్న వసతి గృహంలో విద్యా ర్థినుల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సమగ్ర నివేదిక అందజేయాలని సూచించారు.శిరీష కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఐటీడీఏ పీవో రాహుల్, హౌసింగ్ పీడీ సవయ్ రామ్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పనుల వేగం పెంచండి.. బడ్జెట్ వివరాలు ఇవ్వండి

: కొడంగల్ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో మరింత వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతి సంవత్సరం అవసరమయ్యే బడ్జెట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సూచించారు. మక్తల్--నారాయణపేట్--కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత సమీక్ష సమావేశంలో తాను ఇచ్చిన సూచనల మేరకు మక్తల్--నారాయణపేట్--కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన పంప్‌హౌస్ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రాజెక్టు ఫేజ్–2కు సంబంధించిన పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

**నిధుల మీద స్పష్టత అవసరం**

ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ముందుకు వెళ్లేందుకు అవసరమైన నిధులపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని సీఎం సూచించారు. ప్రతి ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, వ్యయ వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సమర్పించాలని



అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. భూసేకరణ, టెండర్లు, నిర్మాణ పనులను సమన్వయంతో చేపట్టి నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నిర్ణీత గడువులోగా పూర్తి**

మక్తల్--నారాయణపేట్--కొడంగల్ ఎత్తిపోతల పథకం ఫేజ్–1 పనులను డిసెంబర్ 2027 నాటికి, ఫేజ్–2 పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిర్దేశిత గడువులను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని మరింత పెంచాలని సీఎం ఆదేశించారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలన విజయోత్సవానికి భైంసా సిద్ధం



**నిర్మల్--భైంసా: సెప్టెంబర్ 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని భైంసా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిందే గాజానంద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిందే గాజానంద్ మాట్లాడుతూ రైతు భరోసా, రుణమాఫీ,రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. సెప్టెంబర్ 5న నిర్మల్‌లో నిర్వహించే కాంగ్రెస్ 1000 రోజుల విజయోత్సవానికి కార్యకర్తలు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## నిరుపేద చిన్నారులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**మందమర్రి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియా డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి చెందిన చంటి రమేష్, మల్లేశ్వరి దంపతులు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ఇద్దరు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, సొసైటీ సభ్యుడు మహమ్మద్ ఆబిద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సహకారంతో శుక్రవారం చిన్నారులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. చిన్నారులకు సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సహాయం అందించిన ఆబిద్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పృద్వి, మధు, ఎండీ జావిద్ పాషా, శ్రీనివాస్, మామిడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న ఏడుగురు అరెస్ట్



**మందమర్రి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
కౌటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే సమాచారంతో మందమర్రి టోల్‌ప్లాజా వద్ద టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ టీమ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు మహీంద్రా క్యాంపర్ వాహనాలను తనిఖీ చేయగా 13 ఆవులు, 17 దూడలు కలిపి మొత్తం 30 పశువులు పట్టుబడ్డాయి. ఘటనకు సంబంధించి ముగ్గురు డ్రైవర్లు, నలుగురు సహాయకులు కలిపి ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి మూడు వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో నక్క రాజ్‌కుమార్, షేక్ అహ్మద్, సుంకే కుమార్, షేక్ షఫీ, షేక్ షాహీద్, ఒరగంటి రాజ్‌కుమార్, తాండ్ర శ్రీనివాస్ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

## కుబీర్‌లో కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల వేడుకలు



**నిర్మల్ - కుబీర్: సెప్టెంబర్ 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కుబీర్ మండల కేంద్రంలో ప్రజా పాలన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి మాట్లాడుతూ గృహజ్యోతి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్,కొత్త రేషన్ కార్డులు, ఉద్యోగాల భర్తీ వంటి పథకాలతో ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామని తెలిపారు. పేదలు,రైతులు,మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

**మందమర్రి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, మందమర్రి, చెన్నూరు న్యాయ స్థానాల్లో ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. రాజీకి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్ తదితర కేసుల్లో కక్షిదారులు రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.



# అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలో పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించి, కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, పెన్షన్లు, రైతు భరోసా, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. చందారంలో మాజీ ఎంపీపీ



అన్నం మంగ చిన్నన్న, మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య కుటుంబాలను మంత్రి పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేటలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
లక్షెట్టిపేట మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బీట్‌బజార్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సంఘం అధ్యక్షురాలు నరేందుల సాహితీ మాట్లాడుతూ.. ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## 47 పశువులు, లారీ, గంజాయి స్వాధీనం

**ఇచ్చోడ, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నేరడిగొండ మండలం రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద టోల్ సిబ్బందిపైకి వాహనాలను ఉద్దేశపూర్వకంగా నడిపి హత్యాయత్నానికి పాల్పడటంతో పాటు అక్రమంగా పశువులు, గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు నిందితులను నేరడిగొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్. రమేష్ తెలిపారు. నిందితుల నుంచి 47 పశువులు, ఒక లారీ, గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమ రవాణా, మాదకద్రవ్యాల సరఫరా, ప్రజల భద్రతకు ముప్పు కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.



## దమ్మన్నపేటలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దమ్మన్నపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ వీడీసీ అధ్యక్షుడు అతుకుల పెద్ద సాయన్న ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వీడీసీ అధ్యక్షుడు సాయన్న కృతజ్ఞతలు తెలిపారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యను పరిష్కరించాలి



**ఉట్నూర్ సెప్టెంబర్ : 04( తెలంగాణ వాణి )**
రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాటేల్ ఖానాపూర్ కి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా అస్పత్రి ఉట్నూర్ అదిలాబాద్ జిల్లా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ పి. మహేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆత్రం భాను ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు ఉప అధ్యక్షులు రంజిత్, తోడషం వీణ, అమర్ సింగ్ , కృష్ణ, పరశురాం మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జుక్కల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**డివైడర్‌ను ఢీకొని బోల్తాపడ్డ ఆర్టీసీ బస్సు.. డ్రైవర్ మృతి**



**కామారెడ్డి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం చౌరస్తా సమీపంలోని 161వ జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందగా, కండక్టర్‌తో పాటు పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్సులో సుమారు 13 నుంచి 15 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

## శిరీష కుటుంబానికి అండగా నిలవాలి

**కోటి పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి: ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ.కోటి నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ములకలపల్లి మండలం చౌటిగూడెంలో శిరీష కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శిరీష పనిచేసిన ఆస్పత్రిలో భద్రతా లోపాలపై డీజీపీతో మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం సీపీఐ తరఫున దశదిన కర్మలకు మూడు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, మేయర్ మూడ గణేష్, నరాటి ప్రసాద్, యండి యూసుఫ్, నరాటి రమేష్, పువ్వాల లలితారావు, అనుముల సాయి, వీరూనాయక్, రంజిత్, ఇమ్మానియేల్ నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 200 మందికి పైగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రజనీదేవి విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మ విశిష్టత, ఆయన బోధించిన ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, సెప్టెంబర్ 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై చర్చించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలీ తదితర కార్మికుల వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీలను రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని అన్నారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, మార్కెట్‌యార్డు సెక్యూరిటీ గార్డుల ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి



**నిజామాబాద్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో వంటా-వార్పు, సదస్సులు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, స్కూటీలు తదితర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షులు, సిర్ప రాజు, మాజీ నూడ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, సత్య ప్రకాష్, నవీద్ ఇక్బాల్ ,జగత్ రెడ్డి, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాల కోసం 60 రోజుల ఉచిత శిక్షణ

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో 60 రోజుల ఉచిత ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కానిస్టేబుల్ 100 మంది, ఎస్ఐ 100 మంది చొప్పున మొత్తం 200 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. అర్హులు సెప్టెంబర్ 5 నుంచి 11 వరకు బీసీ స్టడీ సర్కిల్, ఆదిలాబాద్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. అభ్యర్థులకు ఉచిత పుస్తకాలు, రోజూ నాలుగు తరగ తులు, వారానికి ఒకసారి పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.



## హక్కుల సాధనకు చలో హైదరాబాద్



**మంచిర్యాల, సెప్టెంబర్ 04 (తెలంగాణ వాణి):**
ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. మంచిర్యాల నుంచి కనీసం 5 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు తరలిరావాలని కోరారు.మంచిర్యాలలోని టీఎన్జీవో భవన్‌లో జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండల అభివృద్ధిపై సమీక్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
అంతర్గాం మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై రెండో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, గ్రామ పంచాయతీల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ సీఈఓ ఏ. సంజీవరావు, ఎంపీడీఓ జి. తిరుపతి, తహసీల్దార్ ప్రసాద్, మిషన్ భగీరథ డీఈఈ నరేష్, సూపరింటెండెంట్ ఎస్. రవిబాబు, ఎంపీఓ బి. వేణుమాధవ్, ఏపీఓ టి. రమేష్, ఏఈఈ అనూష, ఏఈఈ రాజ్‌కుమార్తో పాటు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. అంతర్గాం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచే సేవా సంకల్పం చాటాలి




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రధాని నరేంద్ర మోదీ సేవా ప్రస్థానం, దేశాభివృద్ధి, వికసిత్ భారత్--2047 సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్'ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లా కార్యశాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు జరిగే కార్యక్రమాలను బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మోదీ అంకితభావాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని కోరారు. కార్యక్రమాల వివరాలను జిల్లా ప్రధాన కార్యదర్శి, అభియాన్ కన్వీనర్ మాడ వెంకటరెడ్డి వివరించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్‌రావు, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి కన్నబోయిన ఓదేలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు, అభియాన్ కో-కన్వీనర్ సంఘ నరేష్, గుంజేటి శివ, సుగుర్తి జగదీశ్వరాచారి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**



మోహన్‌రావుపేట గ్రామ శివారులో గురువారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని దోమల లక్ష్మణ్ (24) మృతి చెందాడు. మేడిపల్లి నుంచి మాచాపూర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెన సమీపంలో వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

## చర్చి నిర్మాణానికి సేవలందించిన యాదగిరికి సన్మానం



**రాయికోడ్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇందూర్ గ్రామంలో నూతన చర్చి నిర్మాణంలో భాగంగా శుక్రవారం స్లాబ్ వేశారు. చర్చి నిర్మాణం ప్రారంభం నుంచి నిరంతరం సేవలందించిన యువకుడు యాదగిరిని మండల మాదిగ సంఘం అధ్యక్షుడు మీడిదొడ్డి శ్రీకాంత్ శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సురేష్, నాగేష్, దేవదాస్, నర్సిములు, అనిల్‌కుమార్, మైలారం ఆనంద్, రాజు, సీమోన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన మోసమే: కొప్పుల



**ధర్మారం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కేటీఆర్ పిలుపు మేరకు ధర్మారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వంటావార్పు నిరసనలో ఆయన పాల్గొన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 భృతి, తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, పింఛన్ల పెంపు వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. రైతులు యూరియా కొరత, సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నంది మేడారం ఫ్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్యాల కరుణ శ్రీ, ధర్మారం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచులు మోతే కనకయ్య, మంద శ్రీనివాస్, సంక సాని సౌజన్య సతీష్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, గొల్లపల్లి, పెగడపల్లి మాజీ జెడ్పిటిసిలు గోస్కుల జలంధర్, తాటిపర్తి శోభారాణి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పాకాల రాజయ్య, వివిధ మండలాల ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి,ఏలేటి కృష్ణారెడ్డి,ముల్కల గంగారం, పత్తిపాక వెంకటేష్,అయ్యోరి రాజేష్, ఆయా మండలాల పార్టీ మాజీ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 4, (తెలంగాణ వాణి)**
జీహెచ్ఎంసీ పరిధిలోని ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో హిందువుల ముఖ్యమైన పండుగల్లో ఒకటైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రేమ, ఆప్యాయతలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో అలరించారు. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ... శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మ మార్గం, సత్యం, ప్రేమ, కరుణ వంటి విలువలను విద్యార్థులు జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. పండుగల ద్వారా చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై



అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## కంగ్టి మండలంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

**కంగ్టి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కంగ్టి మండల వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కంగ్టితో పాటు తడ్కల్, బొర్గి, చౌకన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆలయాలు కృష్ణ నామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించగా భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. పలు గ్రామాల్లో చిన్నారులను కృష్ణుడు, రాధ వేషధారణలో అలంకరించి వేడుకలు నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలు, కోలాటాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## గోపాల్పేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం గోపాల్పేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా మీరాతాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు 150 భగవద్గీత ప్రతులను కొండా మీరాతాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత మానవ జీవితానికి మార్గదర్శకమని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలని, కర్మ, సత్యం, న్యాయం వంటి విలువలను జీవితంలో పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గోపికలు, శ్రీకృష్ణ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## మేడారం రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి జలాలు



**ధర్మారం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి )**
ధర్మారం మండలంలోని నంది మేడారం పంప్ హౌస్ నుంచి రెండు బాహుబలి మూటల ద్వారా మేడారం రిజర్వాయర్లోకి నీటిని ఎత్తిపోస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని నంది పంపాలని 7 మోటార్లలో నుండి రెండు వినియోగిస్తున్నారు. ఒక్కో మోటర్ ద్వారా 3.150 క్యూసెక్కుల చొప్పున మొత్తం ఆరు పాయింట్ 300 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. మేడారం రిజర్వాయర్ కు తరలిస్తున్న నీటిని అదే పరిమాణంలో రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని రిజర్వాయర్ కూడా తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి అధికారుల ఆదేశాల మేరకు నీటి ఎత్తిపోతలు కొనసాగుతాయని ఈ శ్రీధర్ తెలిపారు.

## హామీల అమలుపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే జాజాల

**లింగంపేట్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విమర్శించారు. కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లింగంపేట్ అంబేద్కర్ చౌరస్తాలో వృద్ధులు, మహిళలు, వికలాంగులతో సదస్సు నిర్వహించి అనంతరం వంటావార్పు చేపట్టారు. మహిళలకు రూ.2,500 భృతి, అర్హులకు పెంచిన పింఛన్లు, రూ.500కే గ్యాస్ సిలిండర్, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లింగంపల్లి బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

## నో పార్కింగ్‌పై పోలీసుల కఠిన హెచ్చరిక



**నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై వాహనాల పార్కింగ్‌ను రేపటి నుంచి పూర్తిగా నిషేధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నిలిపితే ఎలాంటి మినహాయింపు లేకుండా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారులు, వాహనదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేసిన బలరాం యాదవ్



**హైదరాబాద్/ శేరిలింగంపల్లి సెప్టెంబర్ 04 (తెలంగాణ వాణి విలేకరి)**
కొండాపూర్ డివి జన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కాశీం వల్లి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడం జరిగింది వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున వారికుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ 15000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బలరాం యాదవ్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు నేను అండగా ఉంటానని తెలియజేశారు.

## హామీల అమలుకు మహిళల వంటావార్పు



**రాయికోడ్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాయికోడ్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు వంటావార్పు, ధర్నా నిర్వహించారు. వాల్మీకి విగ్రహం వద్ద జరిగిన నిరసనలో మహిళలు 'కాంగ్రెస్ బాకీ కార్డులు' చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, రైతులు, కౌలు రైతులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 చొప్పున బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**పటాన్ చెరు/పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 4, (తెలంగాణ వాణి):**
శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్, సంస్కార్ విద్యాలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు. రాధా గోపికల వేషధారణలో అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. సంస్కార్ విద్యాలయం లో విద్యార్థులతో శ్రీకృష్ణ తులాభారం ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఆయా పాఠశాలల్లో గ్రామ పెద్దలు శిశుమందిర్ ప్రబంధ కారిని సభ్యుల చేతులమీదుగా చిన్నారి వేషధారణలో ఉన్న శ్రీ కృష్ణులు ఉట్ల ను కొట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పెద్దలు కాషాయపు మరకలు తొలగించుకోవాలి

**భువనగిరి, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి విలేకరి)**
భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణులు దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి దాడులను ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ పద్ధతుల్లోనే ఎదుర్కోవాలని పలువురు కాంగ్రెస్ పెద్దలకు సూచించారు. దాడి అనంతరం క్యాంపు కార్యాలయాన్ని గోమూత్రంతో శుద్ధి చేయడం లౌకికవాదానికి విరుద్ధమైన చర్యగా అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలు, వర్గాలకు సమాన ప్రాధాన్యతనిచ్చే లౌకిక పార్టీగా తన విధానాలను కాపాడుకోవాలని కోరారు. రాజకీయ దాడులను పోలీసు, న్యాయ వ్యవస్థ ద్వారా చట్టబద్ధంగా ఎదుర్కోవాలని, క్యాంపు కార్యాలయం వద్ద భద్రతను పెంచి ప్రజలకు మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు.

## 1000 రోజుల మోసంపై రైతుల సమరభేరి



**పందిల్ల, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేసిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ విమర్శించారు. హుస్నాబాద్ మండలం పందిల్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 1000 రోజుల పాలన పూర్తయినా అమలు చేయలేదని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ, మద్దతు ధర, సాగునీరు, ఎరువులు, విత్తనాల విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు మిగిలిన పనులను పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత.



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి విలేఖరి)**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామ శివారులో గల వాగు నుండి ఇసుకను దొంగిలించి అక్రమంగా రవాణాచేస్తున్నటువంటి టిప్పర్ దాని డ్రైవర్ అయినా మనసుర్ అలీ వ్యక్తి అతని యజమాని అయిన రామ లచ్చక్క పేట గ్రామానికి చెందిన పాలెపు రాజగంగారం ఇసుకను అక్రమంగా రామలచ్చక్క పేట గ్రామ శివారులోని వాగు నుండి దొంగలించి,అక్రమ రవాణా చేస్తున్న పై ఇసుకలోడుతో ఉన్న టిప్పర్ ని అమ్మక్కపేట గ్రామ శివారులో పట్టుకొని డబ్బా గ్రామ జిపిఓ కారంగుల శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు ఆహ్వానం



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రేపు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే మార్ట్ మహిళా ప్రాంగణంలో నిర్వహించనున్న విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ హాజరుకావాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, రాష్ట్ర నాయకుడు డాక్టర్ డి. ఓంప్రకాష్ పిలుపునిచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ సమస్యలు, హక్కుల పరిరక్షణపై సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, విద్యావేత్తలు పాల్గొంటారని వెల్లడించారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యారంగంపై ఆసక్తి ఉన్నవారు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, ఉపాధ్యాయులు కాశినాథ్, ఏసప్ప, సర్దార్, పాండురంగారెడ్డి, శివరాం నాయక్, సంతోష్, రవి, పండరీ, తదితరులు పాల్గొన్నారు

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : భూపాల్‌రెడ్డి



**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి విమర్శించారు. పెద్ద శంకరంపేట గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పింఛన్, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. 420 హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అలుగుల సత్య నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్, బీ దత్తు, సుభాష్, వెంకటరెడ్డి, మాణిక్ రెడ్డి, ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## చిలుముల విట్టల్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



**నర్సాపూర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కీర్తిశేషులు చిలుముల విట్టల్‌రెడ్డి ప్రజాసేవ, నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. విట్టల్‌రెడ్డి 110వ జయంతి సందర్భంగా నర్సాపూర్‌లోని ఆయన విగ్రహానికి సుహాసిని రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, రఘువీరారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సంక్షేమం కోసం విట్టల్‌రెడ్డి చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ రమణారావు, రాజా గౌడ్, బాల్రాజ్, పంబల బాలకృష్ణ, వెంకట నాగేందర్ గౌడ్, శ్రీశైలం యాదవ్, మన్నే వెంకటేష్, కిషన్ నాయక్, ప్రభు గౌడ్, జక్కపల్లి లక్ష్మయ్య, ఆనంద్, సాయి చరణ్, చిరంజీవి, సునీల్ యాదవ్, ఆరిఫ్ అలీ, మనోజ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## వెయ్యి రోజుల పాలన విధ్వంసమే : జీఎంఆర్

### పేదల ఇళ్లపై నోటీసులా

### కొల్లూరు డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద బిఆర్ఎస్ నిరసన



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో పేదల సంక్షేమ పథకాలు నిర్వీర్యమయ్యాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విమర్శించారు. తెల్లాపూర్ డివిజన్ కొల్లూరు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయంలో తాగునీరు, విద్యుత్, బస్తీ దవాఖాన సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో సుమారు 38 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. లబ్ధిదారులను నోటీసుల పేరుతో వేధిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొల్లూరు కాలనీలో తాగునీరు, నీటి బిల్లుల సమస్యలను పరిష్కరించడంతో పాటు డ్రైనేజీ, ఎస్టీపీ పనులను చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే నిలిపివేసిన సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, పేదల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## గీతాంజలి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నర్సంపేట, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేయగా, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి ఆదర్శాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని మంచి విలువలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెడ్డి నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**రాయికల్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి):**
రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని రాయికల్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చింతలపల్లి గంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రూ.1,000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రైతు బీమా కొనసాగించాలని, బుద్వేల్‌లో రెడ్డి హాస్టల్ కోసం గత ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాల భూమిని తిరిగి కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేటి రాజేందర్రెడ్డి, ఏలేటి రాజేందర్రెడ్డి, గడ్డం దీపక్ రెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, అంబల్ల శివకుమార్, గడ్డం గంగారెడ్డి, ఇద్ధం సుధీర్ రెడ్డి, కొల్ల కృష్ణారెడ్డి, కురుమ మల్లారెడ్డి, పాతూరి జలపతి రెడ్డి, జిల్లాల చిన్న మల్లారెడ్డి, నాగిరెడ్డి రవీందర్



రెడ్డి, పాతూరి రమాపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దమ్మ గంగారెడ్డి, కొయ్యడి మనోజ్, కుంభాల సంతోష్ రెడ్డి, బేతి సత్యం రెడ్డి, బుచ్చిరెడ్డి,గడ్డం జంగారెడ్డి, మంతెన రవీందర్ రెడ్డి,దొంగ హరికృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

## అసైన్డ్ రైతులను మోసం చేస్తే ఉద్యమం : కలకోటి మహేందర్

**కమలాపూర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అసైన్డ్ భూముల రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోతే ఉద్యమం చేపడతామని అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కలకోటి మహేందర్ హెచ్చరించారు. శుక్రవారం కమలాపూర్‌లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో అసైన్డ్ రైతులకు పూర్తి హక్కులు కల్పించే అంశాన్ని ప్రస్తావించాలని ఎమ్మెల్యేను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అసైన్డ్ రైతులకు న్యాయం చేయాలని, పీఓటీ జాబితా నుంచి 22.4 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 15 వేలకుపైగా అసైన్డ్ రైతు కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పుల్ల శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, న్యాయవాది పుల్ల రాజ్ కుమార్, పుల్ల హేమంత్ కుమార్,మాట్ల మురళి, మాట్లా శ్రీధర్, మాట్ల దినేష్. పుల్ల శ్రీకాంత్, మాట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం : నాగుర్ల

**చిల్పూర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో)**
ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగుర్ల మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్, వికలాంగులకు రూ.6 వేల పింఛన్, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం అమలు



చేయలేదని విమర్శించారు. ఎన్నికల హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నూతన సీఐ దేవేందర్‌కు బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

**తరిగొప్పుల, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
నూతనంగా నర్మేట సీఐగా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్‌ను తరిగొప్పుల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, తరిగొప్పుల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుర్ర మల్లయ్య, బొత్తలపర్రె సర్పంచ్ రవి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏదేల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విశాల భారతి హై స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ లోని విశాల భారతి హై స్కూల్ నందు శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని పాఠశాలలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికలు వేషధారణలో ఆటపాటలతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్య క్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీకృష్ణుని గొప్పతనం గూర్చి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంలో భారతీయ సంస్కృతి ఎంతో తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆలయ పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి: పొంగులేటి

**భద్రాచలం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణతో కలిసి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం పనులు 25 శాతం మాత్రమే పూర్తవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు షిఫ్టుల్లో 24 గంటలు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణంలో నాణ్యమైన రాళ్లను ఉపయోగించాలని సూచించారు. పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైన నిధులు, అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వం నుంచి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



### పోలవరం ముప్పుపై కేంద్రానికి వివరిస్తాం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ముంపు ముప్పు భద్రాచలం ప్రాంతానికి పెరిగిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. భవిష్యత్తులో భద్రాచలం నుంచి ములుగు వరకు బ్యాక్‌వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని, తెలంగాణలో ముంపు ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల నాటికి సీఎం నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, గోదావరి పరివాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి కేంద్రాన్ని కలిసి సమస్యను వివరించి పునఃపరిశీలన కోరుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన సూపర్‌హిట్.. బీఆర్ఎస్ అట్టర్‌ఫ్లాప్

**వీణవంక, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల విశ్వాసాన్ని పొందిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి అన్నారు. వీణవంకలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉనికి కోసం రాజకీయ డ్రామాలు చేస్తోందని విమర్శించారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు భరోసా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఉద్యోగాల కల్పన వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. హుజురాబాద్ అభివృద్ధికి కౌశిక్‌రెడ్డి తీసుకొచ్చిన నిధులు, ప్రాజెక్టులపై ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

## విజేత హైస్కూల్లో ఘనంగా జన్మాష్టమి వేడుకలు




**నారాయణఖేడ్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్లో ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితంలోని ధర్మం, సత్యం, క్రమశిక్షణ, మంచితనం వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు యత్నం.. ఇద్దరు అరెస్ట్




**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాదవరాయనిగూడెం రేషన్ షాప్ డీలర్ షేక్ బాషా, మఠంపల్లి మండలం రామచంద్రాపురానికి చెందిన అంగోతు బాబును అరెస్టు చేసినట్లు సీఐ చరమంద రాజు తెలిపారు. రేషన్ కార్డుదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి, ఏపీకి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా సెప్టెంబర్ 2న లారీలో 340 బస్తాలు (170 క్వింటాళ్లు) పట్టుబడ్డాయని తెలిపారు. సివిల్ సప్లైస్ ఆర్ఐ గిరిప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ సీహెచ్. నరేష్ నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

## ధర్మారంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ధర్మారం, సెప్టెంబర్ 4 (తెలంగాణ వాణి)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలితో పాటు మూడు ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉట్లను యువకులు ఉత్సాహంగా కొట్టి సంబరాలు జరుపుకున్నారు. డీజే సౌండ్స్‌తో ప్రధాన వీధుల్లో సందడి చేస్తూ యువకులు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించేందుకు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# క్లీన్ ఎనర్జీ, కీలక ఖనిజాలపై దృష్టి

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందులో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి-భద్రత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు.

ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోందని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు.

ఇక ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై భారత్ వైఖరిని మోదీ మరోసారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యం, న్యాయపాలన ఆధారంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు.



ఉక్రెయిన్ లేదా పశ్చిమాసియా అయినా ఘర్షణలు త్వరగా ముగిసి శాంతి నెలకొనేందుకు చేపట్టే ప్రయత్నాలకు భారత్?, బెల్జియం మద్దతు ఇస్తాయని తెలిపారు. ఉగ్రవాదంపై కూడా ఇరుదేశాలు ఒకే వైఖరిని కలిగి ఉన్నాయని మోదీ చెప్పర్రు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు కలిసి పనిచేయడం రెండు దేశాల ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. భారత్?, బెల్జియం మధఅయ భవిష్యత్ సహకారంలో క్లీన్ ఎనర్జీ, సురక్షితమైన సరఫరా వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది సుస్థిర ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత ఊతమిస్తుందని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంపైనా ఇరుదేశాలు దృష్టి సారించాయి. ఖనిజాల ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని తెలిపారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

**సెమీకండక్టర్లలో పరస్పర ప్రయోజనం**

అధునాతన సాంకేతిక రంగంలోనూ భారత్, బెల్జియం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో బెల్జియం సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఒకదానికొకటి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలోనూ భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇరుదేశాలు ఆసక్తి చూపాయి. ఆధునిక రక్షణ సాంకేతికత పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య భాగస్వామ్యానికి అవకాశాలను అన్వేషించనున్నాయి.

**'ఈయూ-భారత్ వాణిజ్య బంధానికి ఊతం'**

భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల సంబంధాలకు కొత్త అవకాశాలను తెరుస్తుందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య శక్తుల్లో రెండుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. రెండు పక్షాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉమ్మడి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

**రెండు దశాబ్దాల తర్వాత భారత్‌లో పర్యటన**

బార్ట్ డి వెవర్ మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చారు. 2025 ఫిబ్రవరిలో బెల్జియం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. అంతేకాదు దాదాపు రెండు దశాబ్దాల తర్వాత బెల్జియం ప్రధానమంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఆయన వెంట బెల్జియం రక్షణ, విదేశీ వాణిజ్య మంత్రి థియో ఫ్రాంకెన్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ప్రతినిధి బృందం వచ్చింది. బెల్జియం రక్షణ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

బిహార్?లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తన స్పందనను వెల్లడించారు. విద్యార్థులు తమ హక్కుల కోసం పారదర్శకమైన పరీక్షా విధానం కోసం మాత్రమే ఆందోళన చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే వారిపై లాఠీచార్జ్?తో పాటు ఏకే-47, పిస్టళ్లతో కాల్పులు జరిగాయని ఆరోపించారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని కలలు కన్న ఓ యువకుడి కాలికి ఏకే-47 బుల్లెట్ తగిలిందని పేర్కొన్నారు. ఆ బుల్లెట్ అతడి కాలినే కాకుండా జీవితాంతం కన్న సైనికుడిగా మారాలన్న కలను కూడా ఛిద్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**'ఇంతటి బలప్రయోగం ఎందుకు?'**

విద్యార్థుల కోరింది న్యాయమైన అవకాశాలు, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థ, తమ హక్కులేనని రాహుల్ గాంధీ అన్నారు.



ఇలాంటి డిమాండ్లతో నిరసన చేస్తున్న యువతపై లాఠీలు, తుపాకీ కాల్పులు జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం కొందరు కింది స్థాయి అధికారులపై నిందలు వేసి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్ర బలప్రయోగం ఉన్నతస్థాయి ఆదేశాల ఫలితమైనా, లేదా పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందనడానికి నిదర్శనమైనా కావచ్చని వ్యాఖ్యానించారు. బిహార్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఆందోళన చేస్తున్న యువతకు తాను అండగా ఉంటానని తెలిపారు. వారికి అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. యువత గొంతును అణచివేసే ఏ పాలన అయినా చివరకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని, ఆ రోజు ఎంతో దూరంలో లేదంటూ బీజేపీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**పట్నాలో ఉద్రిక్త పరిస్థితులు**

బిహార్‌లో విద్యార్థుల ఆందోళనలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పరీక్షను ఒకే దశలో నిర్వహించాలని, నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగార్థులు నిరసనలకు దిగారు. గత నెలలో ఆందోళనకారులు ముఖ్యమంత్రి నివాసం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పట్నాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. బిహార్ విద్యార్థుల ఉద్యమానికి వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. ఆర్?జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీ యాదవ్ కూడా విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నిలిచారు. తాజాగా రాహుల్‌గాంధీ వారిని స్వయంగా కలిసి సంఘీభావం ప్రకటించడంతో ఈ అంశం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిని కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని ప్రకటించారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ కీలక షరతు

అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కేంద్రమంత్రి పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల ఉత్పత్తుల కంటే భారత్ వస్తువులకు తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదిస్తే అమెరికాతో వెంటనే ఒప్పందం కుదుర్చుకుంటామని అన్నారు. బీటీఏ తుది వివరాలను అప్పుడే ప్రకటిస్తామని తెలిపారు. గురువారం దిల్లీలో నిర్వహించిన 'లీవరేజింగ్ ఎఫ్‌టీఏస్ అవుట్‌రీచ్' జాతీయ వర్క్‌షాప్‌లో పీయూశ్ గోయల్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటికే భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యాపారులకు గణనీయమైన ఎగుమతి అవకాశాలను తెరుస్తున్నాయని పీయూశ్ గోయల్ తెలిపారు. రానున్న నెలలు, సంవత్సరాల్లో మరిన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలను పూర్తి చేసుకునే దిశగా భారత్ ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో, చిలీ, బ్రెజిల్ నేతృత్వంలోని మెర్కోసూర్ కూటమి, సదరన్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ (ఎస్?ఏసీయూ), గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ), ఇజ్రాయెల్ తదితర దేశాలు, కూటములతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తొమ్మిది దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల ప్రపంచ వాణిజ్యంలో దాదాపు మూడింట రెండొంతుల మార్కెట్‌లోకి భారత్ వస్తువులకు నేరుగా ప్రవేశం లభిస్తోందని వెల్లడించారు.

**కీలక అంశాలపై చర్చలు**

భారత్, అమెరికా కొంతకాలంగా పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నాయి. ఇటీవల అమెరికా వాణిజ్య ప్రతినిధి అంబాసిడర్ జేమీసన్ గ్రీర్ జూన్ 22 నుంచి 24 వరకు దిల్లీ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా పీయూశ్ గోయల్‌తో కలిసి బీటీఏకు సంబంధించిన కీలక అంశాలను సమీక్షించారు. ఇరు దేశాల మధ్య మార్కెట్ యాక్సెస్, డిజిటల్ వాణిజ్యం, సరఫరా వ్యవస్థ స్థిరత్వం, నాన్-టారిఫ్ అడ్డంకుల తగ్గింపు, వ్యూహాత్మక రంగాల్లో సహకారం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.




చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు ఇరు దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు. వ్యాపారులు, రైతులు, కార్మికులు, వినియోగదారులకు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా సమతుల్యమైన, వాణిజ్యపరంగా అర్థవంతమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలన్న నిబద్ధతను ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

**ఫిబ్రవరిలోనే ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్**

భారత్, అమెరికా ఈ ఏడాది ఫిబ్రవరిలో పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్యానికి సంబంధించిన ఇంటరిమ్ అగ్రిమెంట్ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటించాయి. అదే సమయంలో విస్తృత స్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. జూన్‌లో అమెరికా వాణిజ్య ప్రతినిధి నేతృత్వంలోని బృందం భారత్‌కు రావడంతో చర్చలు మరింత ముందుకు సాగాయి. అయితే తుది ఒప్పందం విషయంలో భారత్ తన పోటీ దేశాలతో పోలిస్తే మెరుగైన సుంక ప్రయోజనాలపై పట్టుబడుతున్నట్లు గోయల్ తాజా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

**భారీగా పెరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం**

అమెరికా భారత్‌కు అత్యంత కీలకమైన వాణిజ్య భాగస్వాముల్లో ఒకటి. 2025లో ఇరు దేశాల మధ్య వస్తు వాణిజ్యం మొత్తం 149.42 బిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో భారత్ నుంచి అమెరికాకు జరిగిన వస్తు ఎగుమతుల విలువ 103.82 బిలియన్ డాలర్లు కాగా, అమెరికా నుంచి భారత్‌కు జరిగిన ఎగుమతులు సుమారు 45.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. సేవల రంగంలోనూ ఇరు దేశాల మధ్య భారీ స్థాయిలో వాణిజ్యం జరిగింది. 2025లో ద్వైపాక్షిక సేవల వాణిజ్యం 92.23 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో భారత్ అమెరికాకు 48.67 బిలియన్ డాలర్ల విలువైన సేవలను ఎగుమతి చేయగా, అమెరికా నుంచి భారత్ సుమారు 43.56 బిలియన్ డాలర్ల సేవలను దిగుమతి చేసుకుంది.

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్ఐఆర్ పెట్టినా భయపడేది లేదు

ఉత్తరాఖాండ్ హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో జరిగిన శుద్ధీకరణపై వివాదం కొనసాగుతున్న వేళ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదవ్వడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్?ను భయపెట్టడం, మానసికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా కాంగ్రెస్ భయపడబోదని స్పష్టం చేశారు. ఈ మేరకు దిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు.

హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేమని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇది అంటరానితనానికి సంబంధించిన ఘటనగా అభివర్ణించారు. దళితులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై రాహుల్ నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతున్నారని ఆయన చెప్పారు. అలాంటి నాయకుడిపై కేసులు పెట్టి ఆయన గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్?ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదని స్పష్టం చేశారు.

"రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు. విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు. దళితుల కోసం పోరాడుతున్న నాయకుడిని ఎఫ్ఐఆర్?లతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ భయపడదు. వాళ్లు ఎన్ని ఎఫ్?ఐఆర్?లు పెట్టాలనుకుంటే అన్ని పెట్టుకోవచ్చు. మేం వాటిని ఎదుర్కొంటాం. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్? గాంధీని ఇలా లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదు."

**హల్ద్వానీ ర్యాలీతో మొదలైన వివాదం**

ఆగస్టు 8వ తేదీన జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీ ఆ వివాదానికి కారణమైంది. హల్ద్వానీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించింది. ఆ సభలో మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అనంతరం కొందరు వ్యక్తులు అదే ప్రాంగణంలో శుద్ధీకరణ యజ్ఞం నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ నేతలు దానిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ఘటన దళిత నాయకుడైన తనను అవమానించడమేనని ఖర్గే రాజ్యసభలో ప్రస్తావించారు. "నేను దళిత సమాజానికి చెందిన వ్యక్తిని. నా గురించి ఒక నాయకుడు మాట్లాడిన తర్వాత ఇలాంటి ఘటన జరగడం సరైనది కాదు. ఇది నా ఒక్కరి సమస్య కాదు. దేశంలో దళితులందరి సమస్య" అని ఇటీవల ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కూడా ఆ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ర్యాలీ ప్రాంగణంలో శుద్ధీకరణ పేరుతో జరిగిన కార్యక్రమాన్ని అంటరానితనానికి మరో రూపంగా అభివర్ణించారు. ఆ కార్యక్రమానికి బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే రాహుల్ వ్యాఖ్యలపై హల్ద్వానీకి చెందిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అమిత్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఎస్సీ వర్గం మనోభావాలను దెబ్బతీశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆగస్టు 30న రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టంలోని సెక్షన్ 3(1)(తీ), 3(1)(బ)తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 196 కింద కేసు నమోదు చేశారు.

**నడ్డాకు ఖర్గే లేఖ**

హల్ద్వానీ ఘటనపై రాజ్యసభలో ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా ఖర్గే ప్రస్తావించారు. ఈ అంశంపై ఆగస్టు 13న రాజ్యసభలో తాను మాట్లాడినప్పుడు కేంద్ర ప్రభుత్వం స్పందించిందని గుర్తుచేశారు. ఘటనపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అప్పట్లో రాజ్యసభలో హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ అమలుపై రాజ్యసభలోని ప్రభుత్వ పక్ష నేత జేపీ నడ్డాకు ఖర్గే లేఖ రాశారు. 24 రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని లేఖలో పేర్కొన్నారు. రాజ్యసభలో జరిగిన పరిణామాలన్నింటినీ లేఖలో వివరించానని, నడ్డా నుంచి సమాధానం కోసం ఎదురుచూస్తున్నానని చెప్పారు. అప్పట్లో రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారని ఖర్గే గుర్తుచేశారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెప్పిన నేపథ్యంలో, ఇప్పుడు రాహుల్ గాంధీపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, రాహుల్‌పై ఎఫ్ఐఆర్ నమోదును నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని ప్రకటించారు.

## ఆ వ్యాలీలో 9% ప్రాంతం డేంజర్ జోన్‌లో
## 58శాతం జనాభా రిస్క్‌లో

**కొండచరియల ప్రమాద అవకాశాలపై కీలక రీసెర్చ్!**

ఆకస్మిక వరదలు కారణంగా నేపాల్‌లో జరిగిన ఘోర విషాదం తర్వాత హిమాలయ రాష్ట్రాల భద్రత గురించి ఒకింత ఆందోళన నెలకొంది. హిమాలయ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం అత్యంత ప్రమాదకరమైన భౌగోళిక విపత్తులలో ఒకటిగా మారిపోయింది. గత కొన్ని దశాబ్దాలుగా ఆ ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడడం వల్ల అపారమైన ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లోని చైనా సరిహద్దు జిల్లా అయిన పిథోర్‌గఢ్‌లో ఉన్న దర్మా లోయలో కొండచరియల విరిగేపడే ముప్పు, ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు, సంబంధిత నష్టాలపై డెహ్రాడూన్‌లోని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం చేశారు. ఈ అధ్యయనం ప్రకారం దర్మా లోయలోని దాదాపు 9శాతం ప్రాంతం అత్యంత ప్రమాదకరమైన, సున్నితమైన జోన్‌లో ఉంది. ఆ ప్రాంతంలోని మొత్తం జనాభాలో దాదాపు 58శాతం మంది ప్రజలు రిస్క్ జోన్‌లో నివసిస్తున్నారు. ఈ అధ్యయనం పర్వత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో విపత్తు ప్రమాద హెచ్చరికను సూచిస్తోంది. దర్మా లోయలో 22 శాతం ప్రాంతం మధ్యస్థ డేంజర్ జోన్‌లో, 26 శాతం లో-రిస్క్ జోన్‌లో ఉన్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. అలాగే మరో 43 శాతం వెరీ లో-రిస్క్ జోన్‌లో ఉన్నట్లు రీసెర్చ్‌లో వెల్లడైంది. కాగా, సరిహద్దు జిల్లా అయిన పిథోర్‌గఢ్‌లోని దర్మా లోయలో కొండచరియల విరిగిపడే ప్రమాదం కేవలం సహజ వాలులకే పరిమితం కాదు. రోడ్లు, నివాస ప్రాంతాలు, ఆనకట్టలు, వేలాది మంది ప్రజలు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అందుకే వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన శాస్త్రవేత్తలు దర్మా లోయలో కొండచరియలు విరిగిపడే అవకాశాలను ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. మెషిన్ లెర్నింగ్, రిమోట్ సెన్సింగ్, వర్షపాతం, భూకంప తీవ్రతపై డేటాను ఉపయోగించి ఈ ముప్పును అంచనా వేశారు. వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ రీసెర్చ్ ప్రకారం, దర్మా లోయలో తవాఘాట్, జంకు, ఖేత్, సోబ్లా, దార్, బాలింగ్, చంకమ్, ఉర్తింగ్, మండప్, నాగ్లింగ్, ఫిలామ్, దుగ్తు, బాన్, గోయి, మార్చా, టిడాంగ్, సిపు సహా పలు గ్రామాలున్నాయి. ఇవి సముద్ర మట్టానికి సుమారు 1,150 మీటర్ల నుంచి 3,410 మీటర్ల ఎత్తులో ఉన్నాయి. ఈ ప్రాంతంలో సగటు వార్షిక వర్షపాతం 2,000- 2,500 మిల్లీమీటర్లు. మొత్తం వర్షపాతంలో సుమారు 82 శాతం రుతుపవనాల కాలంలో (జూన్- సెప్టెంబర్ వరకు) కురుస్తుంది. ఉపగ్రహ చిత్రాలు, గూగుల్ ఎర్త్ చిత్రాలు, క్షేత్రస్థాయి సర్వేల ఆధారంగా 2001-2023 మధ్య ఈ దర్మా లోయలో 295 కొండచరియల విరిగిపడే సంఘటనలు సంభవించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ సైంటిస్టులు చేసిన ఈ అధ్యయనం కేవలం కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించడానికే పరిమితం కాలేదు. వర్షపాతం, భూకంపాలపై డేటాను కూడా సేకరించారు. అందుకోసం గత 40 సంవత్సరాల వర్షపాత రికార్డులను పరిశీలించారు. దర్మా లోయలో కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు బలహీనమైన భూగర్భ నిర్మాణం, నిటారు వాలులు, భారీ వర్షపాతం, భూకంపం వల్ల కూడా సంభవించవచ్చని సైంటిస్టులు గుర్తించారు. అలాగే రోడ్లు, భవనాలు, నీటి మౌలిక సదుపాయాలు, వ్యవసాయ భూమి, వృక్ష సంపద, ఆనకట్టలను ప్రమాదంలో ఉన్న ఆస్తులుగా గుర్తించారు. కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉన్న అధిక ప్రమాద ప్రాంతాలు ప్రధానంగా ధర్మా లోయ దక్షిణ భాగంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. దర్మా లోయలో రహదారి, జల విద్యుత్, పర్యాటక, నివాస ప్రాజెక్టులను రిస్క్ మ్యాప్‌లను సంప్రదించిన తర్వాత మాత్రమే ఆమోదించాలని సిఫార్సు చేశారు. ఈ అధ్యయనంలో వివిధ మెషిన్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి దర్మా లోయలో కొండచరియలు విరిగిపడే ముప్పులకు గల అవకాశాలు, రిస్క్‌ను విశ్లేషించడం జరిగిందని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన శాస్త్రవేత్త షవేజ్ వివరించారు.

# గంభీర్ స్థానంలో లక్ష్మణ్..

### ఆసియా క్రీడలకు కోచింగ్ సిబ్బంది వీళ్లే..!

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలు సమీపిస్తున్న వేళ భారత క్రికెట్ నియంత్రణ మండలి సంచలన నిర్ణయం తీసుకోనుంది. జపాన్ ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో ఆడే భారత జట్టుకు కోచ్, సహాయక సిబ్బందిని ఖరారు చేయనుంది బీసీసీఐ. ఊహించినట్టే హెడ్‌కోచ్ గౌతం గంభీర్ స్థానంలో.. వీవీఎస్ లక్ష్మణ్ ఎంపికయ్యే అవకాశముంది. ఆసియా క్రీడల్లో శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని యువ భారత్‌కు లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తాడని సమాచారం.

ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో సిరీస్ ఓటమిపై సమీక్షా సమావేశం సందర్భంగా బీసీసీఐ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు సమాచారం. ఆసియా క్రీడలకు లక్ష్మణ్‌ను కోచ్‌గా పంపాలని బీసీసీఐ అనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అలానే సహాయక సిబ్బందిగా కొందరిని ఎంపిక చేసినట్టు టాక్. అయితే.. భారత బోర్డు మాత్రం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

శ్రీలంక పర్యటనలో టెస్టు సిరీస్ సమం చేసిన భారత్ మరో మెగా ఈవెంట్‌కు సిద్ధమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆసియా క్రీడల్లో బరిలోకి దిగనంది టీమిండియా. అయితే.. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ మాత్రం జట్టుతో వెళ్లడం లేదు. జింబాబ్వే పర్యటనలో విజయవంతమైన తాత్కాలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్‌నే ఈ మెగా టోర్నీకి పంపాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి భావిస్తోంది.

లక్ష్మణ్‌ను మళ్లీ కోచ్‌గా నియమించాలి అనుకోవడానికి మరో కారణం ఉంది. సరిగ్గా ఆసియా క్రీడల సమయంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్ ఉంది. దాంతో.. గౌతీ స్వదేశంలోనే ఉండిపోనుండగా.. శ్రేయాస్ అయ్యర్ బృందంతో లక్ష్మణ్ జపాన్ వెళ్లడం ఖాయం. మాజీ క్రికెటర్ సునీల్ జోషి, హృషికేశ్, శుభదీప్ ఘోష్, మరూఫ్ ఫజందార్‌లు సహాయక సిబ్బందిగా ఎంపికైనట్టు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

ఒకవేళ అధికారిక ప్రకటన వస్తే.. గత ఎడిషన్‌లో హంగ్జౌలో టీమిండియా స్వర్ణం గెలవడంలో కీలకమైన లక్ష్మణ్.. మరోసారి తన కోచింగ్ మ్యాజిక్ చూపించాలని ఆరాటపడుతున్నాడు. అయితే.. మహిళల టీమ్ కోచింగ్ యూనిట్‌లో మార్పు లేదు. ప్రధాన కోచ్ అమోల్ మజుందార్, ఆవిష్కార్ సాల్వి సహాయక కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచే మొదలవ్వనుండగా.. పురుషుల క్రికెట్ పోటీలు మాత్రం సెప్టెంబర్ 24 నుంచి షురూ అవుతాయి. అక్టోబర్ 3వ తేదీన ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు.







## బౌలింగ్ రనప్ కోసం 100 కి.మీ. పరుగు..

### ప్రపంచంలోనే అత్యంత పొడవైన బౌలింగ్ రనప్ కోసం ఓ క్రికెటర్ ప్రయత్నం

### గిన్నిస్ రికార్డు కోసం ఏకంగా 100 కిలోమీటర్లు పరుగెత్తిన సామ్ బొడొవానో

### 14 గంటల పాటు సాగిన ఈ పరుగుతో క్యాన్సర్ ఛారిటీ కోసం నిధుల సేకరణ

### ప్రస్తుత రికార్డు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ దూరం పరిగెత్తిన వైనం

### రికార్డు గుర్తింపు కోసం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సమీక్షించాల్సి ఉంది



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఒక బంతి వేయడానికి బౌలర్ తీసుకునే రనప్ ఎంత ఉంటుంది? కొన్ని అడుగులు లేదా మహా అయితే ఓ 20–30 గజాలు. కానీ, ఇంగ్లాండ్‌కు చెందిన ఓ క్రికెటర్ మాత్రం ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏకంగా 100 కిలోమీటర్లు (62 మైళ్లు) పరుగెత్తాడు. సుదీర్ఘమైన బౌలింగ్ రనప్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించేందుకు ఈ సాహసానికి పూనుకున్నాడు.

సర్రేలోని వోర్పుల్స్‌డన్‌కు చెందిన సామ్ బొడొవానో అనే క్రికెటర్ ఈ అరుదైన ఫీట్‌కు ప్రయత్నించాడు. శనివారం లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో తన పరుగును ప్రారంభించి, 14 గంటల పాటు నిరంతరాయంగా పరిగెత్తి ఆదివారం వోకింగ్‌లోని వ్యాలీ ఎండ్ క్రికెట్ క్లబ్‌కు చేరుకున్నాడు. అక్కడ తన తండ్రికి తొలి బంతి వేసి తన రికార్డు ప్రయత్నాన్ని ముగించాడు. ఈ సాహసం వెనుక ఒక మహత్తర కారణం కూడా ఉంది. రూత్ స్ట్రాస్ ఫౌండేషన్ అనే క్యాన్సర్ ఛారిటీ కోసం నిధులు సేకరించడమే ఈ పరుగు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రయత్నం ద్వారా బొడొవానో దాదాపు 6,000 పౌండ్స్ (భారత కరెన్సీలో సుమారు రూ. 7.64 లక్షలు) సేకరించాడు.

"చాలా అలసిపోయాను, రాత్రులు నిద్ర కూడా సరిగా లేదు. కానీ ఒక గొప్ప కారణం కోసం ఇదంతా చేశానన్న సంతృప్తి ఉంది" అని బొడొవానో తన అనుభవాన్ని పంచుకున్నాడు. ఈ రికార్డుకు అధికారిక గుర్తింపు లభించాలంటే కొన్ని కఠిన నిబంధనలు పాటించాలి. పరుగంతా పూర్తి క్రికెట్ దుస్తుల్లో, చేతిలో బంతి పట్టుకుని ఉండాలి. పరుగు ముగిశాక తప్పనిసరిగా ఒక మ్యాచ్ ఆడాలి. బొడొవానో ఈ నిబంధనలన్నింటినీ పాటించాడు.

## భారత్ కూడా ఓడిందిగా..

### ఒక్కరాత్రిలో ఎవరూ ఛాంపియన్ కాలేరు..!



**లండన్:** ఇంగ్లండ్ గడ్డపై చతికిలపడుతున్న పాకిస్థాన్ జట్టుకు మద్దతు లభించింది. వరసగా రెండు టెస్టుల్లో ఘోర ఓటమిపై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ పాక్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ తమ టీమ్‌కు బాసటగా నిలాచాడు. సిరీస్ పరాజయంతో పాక్ పని అయిపోలేదని పేర్కొన్న నఖ్వీ ఈ సందర్భంగా భారత జట్టు పేరును ప్రస్తావించాడు. మేటి జట్టైన టీమిండియా ఇటీవల చిన్న జట్టు చేతిలో ఓడింది. అలాగనీ వాళ్ల క్రికెట్ ఆగిపోలేదుగా అని విమర్శకులకు కౌంటర్ ఇచ్చాడు పీసీబీ చీఫ్. లార్డ్స్ టెస్టులో ఓటమి.. స్క్వాడ్ నుంచి ఏడుగురిని తప్పించడం వంటి పరిణామాలు పాకిస్థాన్ క్రికెట్‌లో దుమారం రేపాయి. సెలెక్టర్ కమిటీలోని మాజీ ఆటగాడు మిస్బాహుల్ హక్ రాజీనామా చేశాడు. మొహ్సిన్ నఖ్వీ నేతృత్వంలోని బోర్డు చెత్త నిర్ణయాలతోనే పాక్ జట్టు ఆట అధ్వాన్నంగా మారిందనే విమర్శలు జోరందుకున్నాయి. దాంతో.. తనను, పాక్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకున్నవాళ్లకు నఖ్వీ కౌంటర్ ఇచ్చాడు. 'ఇటీవల పెద్ద జట్లు కూడా ఓడిపోయాయి. ఐర్లాండ్ చేతిలో టీమిండియా, నమీబియా చేతిలో దక్షిణాఫ్రికా జట్లు పరాజయం చవిచూశాయి. అంతమాత్రాన వాళ్ల క్రికెట్ ముగియలేదు కదా. ఒక్కరాత్రిలోనే ఏ జట్టు కూడా ఛాంపియన్ కాలేదు. ఈమధ్య కాలంలో పాకిస్థాన్ జట్టు చాలా మెరుగైంది. టీ20 ర్యాంకింగ్స్‌లో 9వ స్థానంలో ఉండే పాక్ ఇప్పుడు ఆరో ర్యాంక్‌లో కొనసాగుతోంది. వన్డేల్లో ఎనిమిదో స్థానం నుంచి ఐదో ర్యాంక్‌కు ఎగబాకింది. కాబట్టి నేను విమర్శలకు భయపడను. ముఖ్యంగా జీవితంలో ఏమీ సాధించనివారి మాటల్ని నేను అస్సలు పట్టించుకోను. అయితే.. ఇంగ్లండ్‌పై పాక్ జట్టు ప్రదర్శన పట్ల నేనూ నిరాశచెందాను. కానీ, నేను పీసీబీ అధ్యక్షుడిగా సరిగ్గా పనిచేయడం లేదని అంటున్నవాళ్లకు ఏమీ తెలియదు' అని నఖ్వీ పేర్కొన్నాడు. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు, ప్రవర్తనతో వార్తల్లో నిలిచే మొహ్సిన్ నఖ్వీ 2024 ఫిబ్రవరి 6వ తేదీన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడయ్యాడు. అతడు ఏమంట ఈ పదవి చేపట్టాడో.. దాయాది జట్టు ఆటలో దూకుడు, విజయకాంక్ష తగ్గింది. గత రెండేళ్ల కాలంలో




## చమురు ధరల సెగ..

### మార్కెట్లకు షాక్.. 417 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్

### 23,873 వద్ద ముగిసిన నిఫ్టీ

### చమురు ధరల పెరుగుదలతో ఆందోళనలు

### 1.2 శాతం పెరిగిన స్మాల్‌క్యాప్ సూచీ

### నష్టపోయిన మీడియా, ప్రైవేట్ బ్యాంక్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు

### రూ.94.48 వద్ద బలపడిన రూపాయి



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. తొలుత లాభాల్లో సాగిన సూచీలు చివరికి అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెంచడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. బాండ్ ఈల్డ్స్‌లో కదలికలు కూడా వడ్డీ రేట్లు ఎక్కువ కాలం కొనసాగొచ్చనే అంచనాలకు బలం చేకూర్చాయి.

సెన్సెక్స్ 417.49 పాయింట్లు నష్టపోయి 76,152.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 41 పాయింట్లు తగ్గి 23,873.45 వద్ద ముగిసింది.

నిఫ్టీకి 24,000 స్థాయి కీలకమైన అడ్డంకిగా ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దిగువన 23,800 స్థాయి తక్షణ కీలక మద్దతుగా ఉందన్నారు. ఈ స్థాయి కంటే నిఫ్టీ నిర్ణయాత్మకంగా దిగువకు వెళ్తే అమ్మకాలు మరింత పెరిగి 23,600 వరకు సూచీ పడిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు.

నిఫ్టీ షేర్లలో బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, ట్రెంట్ ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.37 శాతం పెరగగా.. స్మాల్‌క్యాప్ సూచీ 1.2 శాతం లాభపడింది.

రంగాల వారీగా చూస్తే రియల్టీ సూచీ అత్యధికంగా 2 శాతానికి పైగా పడిపోయింది. మీడియా, ప్రైవేట్ బ్యాంక్, పీఎస్‌యూ బ్యాంక్, బ్యాంక్ సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఆటో, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్ రంగాలు కూడా విస్తృత మార్కెట్‌తో పోలిస్తే వెనుకబడ్డాయి.

మరోవైపు రూపాయి కాస్త కోలుకుంది. డాలర్‌తో పోలిస్తే రూ.94.48 వద్ద బలంగా నిలిచింది. డాలర్ లిక్విడిటీ మెరుగుపడటం దీనికి మద్దతుగా నిలిచింది. దాదాపు 127 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్ఆర్ డిపాజిట్లు రూపాయిపై ఒత్తిడిని తగ్గించే బఫర్‌గా పనిచేస్తున్నాయని నిపుణులు తెలిపారు. రూపాయి రూ.94.25-95.00 మధ్య కదిలే అవకాశం ఉందని అంచనా వేశారు.

## ఇంధన రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించడమే లక్ష్యం

### పూణేలో ఇండియన్ ఆయిల్ సదస్సు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, వెంచర్ సెంటర్, సీఎస్ఐఆర్ – నేషనల్ కెమికల్ లాబొరేటరీతో కలిసి పూణేలోని ఎన్సీఎల్ ఆడిటోరియంలో భారత ఫ్లాగ్‌షిప్ ఎనర్జీ ఇన్నోవేషన్ యాక్సిలరేటర్ ఔట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో వీజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ 'అడ్వాన్సింగ్ ఎనర్జీ ఇన్నోవేషన్స్' కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఇంధన రంగ సంస్థలు, పరిశోధనా సంస్థలు, డీప్-టెక్ స్టార్టప్ వ్యవస్థాపకులు, శాస్త్రీయ సమాజం ఒకచోట చేరాయి. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ డాక్టర్ ఆర్ఏ మాషెల్కర్ మాట్లాడుతూ దేశంలోని ఇంధన దిగ్గజాలు తమ ప్రయోగశాలలు, ఆస్తులు, మార్గదర్శకత్వం, పెట్టుబడి, మార్కెట్ అవకాశాలను భారతీయ ఆవిష్కర్తల కోసం సమకూరుస్తున్న తీరును కొనియాడారు. భారతదేశాన్ని 'మేక్ ఇన్ ఇండియా' నుంచి 'ఇన్నోవేట్ ఇన్ ఇండియా' వైపు.. ఆపై 'ఓన్ ఇన్ ఇండియా' (సొంత మేధో సంపత్తి కలిగిన దేశం) వైపు నడిపించే సంపూర్ణ పరిష్కారాలను తీసుకురావాలని స్టార్టప్ వ్యవస్థాపకులను కోరారు.

ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ ఏ ఎస్ సహానీ మాట్లాడుతూ రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఇంధన డిమాండ్ గణనీయంగా పెరగనుందన్నారు. భారతదేశ వృద్ధి రేటు ప్రపంచ సగటు కంటే వేగంగా ఉండవచ్చన్నారు. అయితే, దేశంలోని స్టార్టప్ పెట్టుబడులలో ఇప్పటివరకు చాలా స్వల్ప భాగం మాత్రమే ఇంధన రంగానికి చేరిందన్నారు. వీజాం ×+చీ×జు ద్వారా ఇండియన్ ఆయిల్ మౌలిక సదుపాయాలను స్టార్టప్ వ్యవస్థాపకులకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రాథమిక ప్రయోగశాల స్థాయిని దాటి తమ ఆవిష్కరణలను పరీక్షించుకోవడానికి, రిస్క్ లేకుండా ప్రయోగాలు చేయడానికి, పరిశీలించడానికి ఇది సరైన వేదిక అన్నారు. దీని వల్ల మంచి భవిష్యత్ ఉన్న సాంకేతికతలు మధ్యలో ఆగిపోకుండా ముందుకు సాగుతాయని తెలిపారు. సీఎస్ఐఆర్-ఎన్సీఎల్ తో ఇండియన్ ఆయిల్ భాగస్వామ్యం ప్రధానంగా హైడ్రోజన్, మొబిలిటీ రంగాలపై దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు.

గ్రీన్-హైడ్రోజన్ వ్యవస్థపై సదస్సులు నిర్వహించారు. ఇంధన రంగ ఆవిష్కర్తల ప్రదర్శన కూడా జరిగింది. వీజా ఫౌండేషన్, వెంచర్ సెంటర్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో సీఎస్ఐఆర్-ఎన్సీఎల్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ లేలే, వీజా ఫౌండేషన్ సలహాదారు డాక్టర్ మధుకర్ గార్గ్, ఇండియన్ ఆయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఉమేష్ శ్రీవాస్తవ, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రతినిధి రాధే శ్యామ్, వెంచర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.




వీజా ఫౌండేషన్ మొదటి యాక్సిలరేటర్ అయిన 'వీజాం ×+చీ×జు'.. ఏడు ఇంధన పరివర్తన అంశాల్లో గరిష్టంగా 30 డీప్-టెక్ స్టార్టప్‌లను ఎంపిక చేస్తుంది. వీటిలో హైడ్రోజన్ ఓ మొబిలిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సబ్‌సర్ఫేస్ ఇంటెలిజెన్స్, నెక్స్ట్-జెనరేషన్ డ్రిల్లింగ్, బయోఎనర్జీ ఓ కంప్రెస్డ్ బయోగ్యాస్, రిఫైనరీ ప్రాసెస్ ఇంటెన్సిఫికేషన్, డిజిటల్ అసెట్ మేనేజ్‌మెంట్, ఓపెన్ థీమ్ ఉన్నాయి. ఎంపికైన ప్రతి స్టార్టప్‌కు రూ. 50 లక్షల వరకు కన్వర్టిబుల్ నిధులు అందుతాయి. డెమో డే రోజున అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్టార్టప్‌లకు అదనంగా మరో రూ. 1.5 కోట్ల నిధులు లభిస్తాయి. దీనికి ఎలాంటి ప్రైస్డ్ రౌండ్ అవసరం లేదు. వ్యవస్థాపకులు తమ మేధో సంపత్తి హక్కులను పూర్తిగా తమ వద్దే ఉంచుకోవచ్చు. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ మద్రాస్ అమలు చేస్తుండగా ఐఐటీ కాన్పూర్, వెంచర్ సెంటర్, సీ-క్యాంప్, ఐఐఎంఏ, వెంచర్స్ ఇంక్యుబేషన్ కేంద్రాలుగా వ్యవహరిస్తున్నాయి.

## డాలర్‌పై రూపాయి పంజా..

### ఏకంగా 47 పైసలు లాభం!

### 94.26 వద్ద ట్రేడింగ్ ప్రారంభం

### భారీగా తరలివచ్చిన విదేశీ నిధులే ప్రధాన కారణం

### ఆర్‌బీఐ అంచనాలను మించి 136 బిలియన్ డాలర్ల సమీకరణ



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ నేడు భారీగా బలపడింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే రూపాయి ఏకంగా 47 పైసలు లాభపడి 94.26 వద్ద నిలిచింది. నిన్న మార్కెట్ ముగిసే సమయానికి రూపాయి విలువ 94.97గా ఉన్న సంగతి తెలిసిందే.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చేపట్టిన ప్రత్యేక పథకాల ద్వారా దేశంలోకి భారీగా విదేశీ నిధులు తరలిరావడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. విదేశీ కరెన్సీ సమీకరణ పథకాల ద్వారా భారత్ ఏకంగా 136.38 బిలియన్ డాలర్లను ఆకర్షించినట్లు ఆర్‌బీఐ నివేదించింది. మార్కెట్ వర్గాలు సుమారు 100 బిలియన్ డాలర్లు వస్తాయని అంచనా వేయగా, అంతకుమించి నిధులు రావడం రూపాయికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ నిధుల్లో ఎక్కువ భాగం ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్ల రూపంలో రాగా, ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ ద్వారా 3.89 బిలియన్ డాలర్లు, ఓవర్సీస్ ఫారిన్ కరెన్సీ బారోయింగ్స్ ద్వారా 5.26 బిలియన్ డాలర్లు సమకూరాయి.

ఇదే సమయంలో ఇతర ఆసియా కరెన్సీలు కూడా పుంజుకోవడం, యూఎస్ డాలర్ ఇండెక్స్ 99.50 స్థాయికి దిగువకు పడిపోవడం వంటి అంశాలు కూడా రూపాయికి కలిసొచ్చాయి. జపాన్ యెన్ బలపడటం డాలర్‌పై ఒత్తిడి పెంచింది. ఈ నెలలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచవచ్చన్న అంచనాల నేపథ్యంలో, రాబోయే అమెరికా ఆర్థిక డేటా, ఫెడ్ అధికారుల ప్రకటనలపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించాయి.

అంచనాలకు మించి వచ్చిన విదేశీ నిధులు, ఆర్‌బీఐ మద్దతు, సానుకూల అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సమీప భవిష్యత్తులో రూపాయి స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ సీక్వెల్




మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్, డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'లక్కీ భాస్కర్' . ఓ సాధారణ బ్యాంక్ ఉద్యోగి మనీ లాండరింగ్, హవాలా ద్వారా ఎలా కోటీశ్వరుడిగా మారారు? తనను స్కామ్‌లో ఇరికించాలనుకున్న వారినే ఎలా ఇరికించి దేశం దాటేశారు? అనేదే ప్రధానాంశంగా సినిమా రూపొందించారు. ఈ మూవీ క్లైమాక్స్‌లోనే సీక్వెల్ ఉంటుందనే హింట్ ఇచ్చారు. త్వరలోనే లక్కీ భాస్కర్ సీక్వెల్ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు డైరెక్టర్ వెంకీ అట్లూరి. 'చాలా మంది లక్కీభాస్కర్ 2 ఎప్పుడు అని అడుగుతున్నారు. సీక్వెల్ మరింత పవర్ ఫుల్ స్టోరీతో రాబోతోంది.' అని చెప్పారు. దుల్కర్ సల్మాన్ సైతం లక్కీ భాస్కర్ సీక్వెల్ కోసం తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు తాను ఏ మూవీ ఈవెంట్స్‌కు వటటల్లినా లక్కీ భాస్కర్ సీక్వెల్ కోసం వెళ్లానని... ప్రతీ ఒక్కరికీ ఆ స్టోరీ బాగా కనెక్ట్ అయ్యిందని తెలిపారు. ఫస్ట్ పార్ట్‌లో 100 కోట్ల స్కామ్‌కు పాల్పడిన వ్యక్తిగా హర్షద్ మెహతా రోల్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. ఫేక్ బీఆర్‌స్‌తో బ్యాంక్ నగదును స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసి భారీ కుంభకోణానికి పాల్పడిన తీరును చూపించారు. అయితే, ఆయన ఎవరు అనేది రివీల్ చేయలేదు. సీక్వెల్‌లో హర్షద్ మెహతా బ్యాగ్రౌండ్‌తో పాటు సీబీఐ ఎంక్వైరీ, భారీ స్కామ్ నుంచి తప్పించుకున్న లక్కీ భాస్కర్ మళ్లీ ఇండియాకి తిరిగివచ్చాడా? ఆ తర్వాత ఏం జరిగింది? అనేదే చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఫస్ట్ పార్ట్ క్లైమాక్స్‌లో సూపర్ హింట్ ఇస్తూనే సీక్వెల్ స్టోరీపైనా క్లారిటీ ఇచ్చారు. ఫస్ట్ పార్ట్‌లో దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించారు. సాయి కుమార్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందించారు. సీక్వెల్‌లో మరిన్ని రోల్స్ యాడ్ కానున్నట్లు సమాచారం.

# చదువు మధ్యలో ఆపినందుకు ఇప్పటికీ బాధగా ఉంది

కరీనా కపూర్



బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోయాననే లోటు తనలో ఇప్పటికీ ఉండిపోయిందని అన్నారు. సినిమాలపై ఉన్న మక్కువతో చదువును మధ్యలోనే ఆపేయడం పట్ల ఆమె తాజాగా విచారం వ్యక్తం చేశారు. కేవలం 19 ఏళ్ల వయసులో, 2000 సంవత్సరంలో అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ' సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టడంతో పదకొండవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవం దృష్ట్యా, తన కుమారులు ముందుగా చదువును పూర్తిగా ముగించుకున్న తర్వాతే తమకు ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇక భారతదేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు యూనిసెఫ్ తనను సంప్రదించినప్పుడు, తన విద్యాభ్యాసం అసంపూర్తిగా మిగిలిపోయిందనే వెలితి కారణంగానే తాను ఆ ఉద్యమంతో మానసికంగా మరింతగా కనెక్ట్ అయ్యానని తెలిపారు. హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రనటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కరీనా, ప్రస్తుతం మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటిస్తున్న దైరా చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# మాస్ స్టెప్పులతో అదరగొట్టిన శ్రీముఖి



సోషల్ మీడియాను ప్రస్తుతం ఓ ఊపు ఊపేస్తున్న తెలంగాణ జానపదం 'యేషనాగుల కట్టమీద'. నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో ఈ పాటను కొత్తగా రీమిక్స్ చేయడంతో దీనికి విపరీతమైన క్రేజ్ వచ్చింది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ప్రతీ ఒక్కరూ ఈ పాట బీట్‌కు స్టెప్పులేస్తూ రీల్స్ చేస్తున్నారు. తాజాగా ఈ ట్రెండింగ్‌లో స్టార్ యాంకర్ శ్రీముఖి కూడా చేరిపోయారు. తనదైన స్టైల్లో మాస్ స్టెప్పులేసి సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. జిమ్‌లో వర్కవుట్ల మధ్య 'యేషనాగుల కట్టమీద' పాటకు శ్రీముఖి ఎంతో ఎనర్జీతో డ్యాన్స్ చేశారు. వైట్ టీషర్ట్, బ్లూ మినీ షార్ట్స్‌లో కనిపించిన ఆమె, పాటలోని మాస్ బీట్‌కు తగ్గట్టుగా అదిరిపోయే స్టెప్పులతో ఆకట్టుకున్నారు. 'సెప్టెంబర్ ఎనర్జీ' అనే క్యాప్షన్‌తో ఈ డ్యాన్స్ వీడియోను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. పోస్ట్ చేసిన కొద్ది గంటల్లోనే ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీముఖి డ్యాన్స్ చూసిన నెటిజన్లు ఆమె ఎనర్జీకి ఫిదా అవుతున్నారు. 'బుల్లితెర రాములమ్మ అదరగొట్టేసింది', 'మాస్ స్టెప్పులతో ఇరగదీశారు', 'మీ ఎనర్జీ లెవల్స్ వేరే లెవల్' అంటూ కామెంట్ల రూపంలో ప్రశంసలు కురిపిస్తున్నారు. పాటలోని ఊపుకు శ్రీముఖి పెర్ఫార్మెన్స్ సరిగ్గా సరిపోయిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కొన్నేళ్ల నాటి ఈ జానపద గీతాన్ని 'ది ప్యారడైజ్' చిత్ర బృందం అద్భుతంగా తెరకెక్కించింది. తెలంగాణ జానపద సాహిత్యంలోని కమ్మదనం, దుమ్మురేపే మాస్ బీట్‌కు నాని, కీర్తి సురేశ్ ఎనర్జిటిక్ స్టెప్పులు తోడవడంతో యూట్యూబ్‌లో, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాట ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. ప్రస్తుతం శ్రీముఖి బుల్లితెరపై టాప్ యాంకర్‌గా బిజీగా ఉన్నారు. 'ఆదివారం విత్ స్టార్ మా పరివారం', 'బిగ్ బాస్ అగ్ని పరీక్ష' వంటి విజయవంతమైన షోలకు హోస్ట్‌గా వ్యవహరించారు. టీవీ కార్యక్రమాలతో పాటు సినిమా ఈవెంట్లు, అప్పుడప్పుడు సినిమాల్లో నటిస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు.

# 200 కోట్ల మార్క్ దాటిన 'ఆవారాపన్-2'




ఇమ్రాన్ హష్మి, దిశా పటానీ జంటగా దర్శకుడు నితిన్ కక్కర్ తెరకెక్కించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ఆవారాపన్ -2' బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణతో ఏకంగా రూ. 200 కోట్లకు పైగా వసూళ్లు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న దిశా పటానీ తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రేక్షకులందరూ ఎప్పటికీ గుర్తుంచుకునే ఒక అద్భుతమైన కథను చెప్పే ఈ ప్రయాణంలో, ఇంత మంచి మనసున్న వ్యక్తులతో కలిసి పనిచేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక బృందంలో భాగం కావడం ఒక గౌరవంగా భావిస్తున్నానని, 'ఆవారాపన్-2' చిత్రంపై ప్రేక్షకులు కురిపిస్తున్న అపారమైన ప్రేమకు ఎల్లప్పుడూ కృతజ్ఞురాలినై ఉంటానని తెలిపారు. ఈ స్థాయిలో ప్రేక్షకుల ఆదరణ లభించడం తన అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. 2007లో మోహిత్ సూరి దర్శకత్వంలో ఇమ్రాన్ హష్మి, శ్రియా శరణ్ జంటగా వచ్చిన 'ఆవారాపన్' చిత్రం రూ. 18 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి కేవలం రూ. 12 కోట్లు మాత్రమే రాబట్టి ఆ సమయంలో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వచ్చిన దీని సీక్వెల్ 'ఆవారాపన్-2' మాత్రం రూ. 200 కోట్ల మార్కును దాటి ఘన విజయం సాధించింది.

# టాక్సిక్ ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్..



రాకింగ్ స్టార్ యష్ నటించిన టాక్సిక్ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జర్నీని కొనసాగిస్తున్నది. ఈ చిత్రం కన్నడ, హిందీ భాషల్లో భారీ వసూళ్లను సాధిస్తున్నది. అయితే గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తొలుత కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేశారు. అయితే ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేయకుండా నిర్ణయం తీసుకొన్నారు. అయితే దాదాపు రెండో వారంలో ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేసేందుకు సిద్దమయ్యారు. భారతీయ సినిమా రంగంలో అగ్రతారలు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్ నటించిన ఈ సినిమాను దక్షిణాదిలో అగ్ర సినీ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కే నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్‌ను వాయిదా వేశారు. టాక్సిక్ విషయానికి వస్తే.. ఈ సినిమాను ఒరిజినల్‌గా కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో షూట్ చేశారు. దానిని తమిళం, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లోకి డబ్ చేసి విడుదల చేశారు. అయితే ఇంగ్లీష్ భాషలో రూపొందించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడంతో రిలీజ్ వాయిదా పడిందని చిత్ర యూనిట్ వెల్లడించింది. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను సెప్టెంబర్ 4వ తేదీన రిలీజ్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. పరిమితమైన లోకేషన్లు అంటే.. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కొచ్చి, తిరువనంతపురం, ఇతర ప్రాంతాల్లో రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌కు రీ సెన్సార్ చేసినట్టు తెలిసింది.

# సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా కనిపిస్తోంది

## రోమాంచకంపై మహేశ్ బాబు వ్యాఖ్యలు




యువ హీరో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన లెటెస్ట్ మూవీ 'రోమాంచకం'. వేణు గోపాల్ రెడ్డి రచన, దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరించారు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే యూత్‌లో ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికే ప్రీమియర్స్ తర్వాత సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వస్తుండగా.. సూపర్ స్టార్ మహేశ్ బాబు చేసిన ఓ పోస్టు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'రోమాంచకం' చూసిన అనంతరం మహేశ్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా, ప్రామిసింగ్‌గా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా సహా మూవీ టీం మొత్తానికి మహేశ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌లో టీమ్ పెట్టిన ప్రేమ, ప్యాషన్, హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తున్నాయని మహేశ్ ప్రశంసించారు. ఇంత కష్టపడి రూపొందించిన సినిమాకు తగిన ఫలితం తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒక యంగ్ టీమ్ చేసిన ప్రయత్నాన్ని సూపర్ స్టార్ ఈ స్థాయిలో ప్రశంసించడం సినిమాకు మంచి బూస్ట్‌గా మారింది. మహేశ్ బాబు చేసిన ఈ పోస్టుకు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా స్పందించారు. తమ

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com